

# ప్రజాజ్యోతి

నల్లగొండ-సూర్యాపేట
యాదాద్రి భువనగిరి

శుక్రవారం | 5 | ఏప్రిల్ | 2024     పేజీలు: 6


## పట్టభద్రుల ఓటర్ల తుది జాబితా విడుదల

**జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఎస్.వెంకట్రావు**



సూర్యాపేట కలెక్టరేట్,ఏప్రిల్ 04(ప్రజాజ్యోతి): వరంగల్, ఖమ్మం, నల్గొండ ఎం.ఎల్.సి ఎన్నికల నేపథ్యంలో పట్టభద్రుల ఓటర్ల తుది జాబితాను గురువారం ప్రచురించబడినదని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఎస్.వెంకట్రావు ఒక ప్రకటనలో తెలిపారు.గురువారం ఎం.ఎల్.సి.ఎన్నికల నేపథ్యంలో ఇప్పటివరకు జిల్లాలోని రెవెన్యూ డివిజన్ల వారీగా సూర్యాపేటలో 26059,కోదాడ 12120,హుజూర్ నగర్ 13111 మొత్తం 51290 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉన్నారని కలెక్టర్ తెలిపారు.సూర్యాపేటలో 31 పోలింగ్ కేంద్రాలు,కోదాడ 22,హుజూర్ నగర్ 18 పోలింగ్ కేంద్రాలు జిల్లాలో మొత్తం 71 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.

## తుక్కుగూడ జన జాతరపై కాంగ్రెస్‌కు

# మరిన్ని ఆశలు

### పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు సిపిఐ మద్దతు..
### ఒంటరి పోరాటాలలో బిఆర్ఎస్, బిజెపి, సిపిఎంలు









సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 04, (ప్రజాజ్యోతి) : భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థులను ప్రకటించిన అన్ని ప్రధాన పార్టీలు ఎన్నికల ప్రచారాలను ప్రారంభించాయి. పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీలు తమ వంతు ప్రయత్నాలను ముమ్మరం చేశాయి. అధికార కాంగ్రెస్ పార్టీ తమ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం తుక్కుగూడ లో ఈ నెల 6న జరిగే జనజాతర సభను భారీ ఎత్తున నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నది. ఈ జన జాతర సభ లో కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి రావడానికి దేశవ్యాప్తంగా ఇచ్చే "పాంచ్ న్యాయ " గ్యారంటీల హామీలను కాంగ్రెస్ అగ్ర నాయకులు ప్రకటించనున్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ తుక్కుగూడలో భారీ సభ నిర్వహించి ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ అగ్ర నేత సోనియా గాంధీ ప్రకటించారు. ఆ 6 గ్యారంటీల ప్రచారం వల్ల అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ ను తుక్కు చేసి కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి వచ్చిన సంగతి తెలిసిందే. అదేవిధంగా పార్లమెంటు ఎన్నికల్లోను అనుసరించి పాంచ్ న్యాయ గ్యారెంటీలను కాంగ్రెస్ అగ్ర నేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్, ప్రియాంక గాంధీలు ప్రకటించనున్నారు. ఈ సభతో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులను సమాయత్తం చేసి అత్యధిక పార్లమెంటు స్థానాలను గెలుచుకోవాలని పదక రచన చేస్తున్నది. భువనగిరి పార్లమెంట్ ..మిగతా 2లో



## రాజకీయ ప్రకటనలు, ఫేయిడ్ న్యూస్‌కు
## అనుమతులు తప్పనిసరి

**కలెక్టర్ దాసరి హరిచందన**
**అనుమతులు వెంటనే ఇవ్వాలి**
**ఎప్పటికప్పుడు పరిశీలించాలి**
**మీడియా కేంద్రం ఆకస్మిక తనిఖీ**

నల్లగొండ, ఏప్రిల్ 04, (ప్రజా జ్యోతి):లోక సభ ఎన్నికల సందర్భంగా మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ(ఎం సి ఎంసి) ద్వారా నిర్దేశించిన సమయంలో రాజకీయ ప్రకటనలకు అనుమతులను ఇవ్వాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందనఅన్నారు. అంతేకాక ఎన్నికల సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియాకు అందించాలని ఆదేశించారు. లోక సభ ఎన్నికల సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎం సి ఎంసి మరియు మీడియా కేంద్రాన్ని గురువారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎంసిఎంసి ..మిగతా 2లో

## ప్రపంచపటంలో ఫణిగిరిని నిలిపిన బౌద్ధ శిల్పాలు

**ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి, పర్యాటక సాంస్కృతిక, క్రీడలు, పురావస్తు శాఖ ముఖ్య కార్యదర్శి శైలజరామఅయ్యర్**

2



## ఎన్నికల ప్రవర్తన నియమావళి
## ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**జిల్లా ఎస్పీ చందనా దీప్తి**

2






## రాజకీయ ప్రకటనలు, ఫేయిడ్ న్యూస్‌కు
# అనుమతులు తప్పనిసరి

**మొదటి పేజీ తరువాయి...**

ద్వారా నిర్వహించే పెయిడ్ న్యూస్, రాజకీయ ప్రకటనల ముందస్తు అనుమతి, సోషల్ మీడియా, తదితర అంశాలను సమీక్షించడమే కాకుండా ఇందుకు సంబంధించిన అన్ని ఫైళ్లు, రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఎప్పటికపుడు చురుకుగా ఉంటూ ప్రింట్, ఎలెక్ట్రానిక్ మీడియా లో వచ్చే పెయిడ్ న్యూస్, ప్రకటనలుపరిశీలించాలని, అనుమతులు సకాలంలో ఇవ్వాలని సమాచార శాఖ ఏ డి (డిపిఆర్ ఓ) వెంకటేశ్వర్లు ను ఆదేశించారు. ఈ సందర్భంగా ఏ డి యు. వెంకటేశ్వర్లు ఎమ్ సి ఎం సి కార్యకలాపాలను జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఎం సి ఎం సి,డిపిఆర్ ఓ కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు

# ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

జిల్లా ఎస్పీ చందనా దీప్తి



నల్లగొండ, ఏప్రిల్ 04, (ప్రజా జ్యోతి): లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఎవరు ఉల్లంఘించిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ చందనా దీప్తి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని తన కార్యాలయంలో మాట్లాడుతూ రాజకీయ పార్టీలు సభలు సమావేశాలు ర్యాలీలు నిర్వహించేటప్పుడు సాధారణ ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అన్నారు. రాజకీయ పాలనపరమైన అంశాలపై మాత్రమే విమర్శలు చేయాలని, ఇతర పార్టీల, ప్రత్యర్థుల వ్యక్తిగత జీవితాలకు సంబంధించిన విషయాలపై విమర్శలు చేయరాదని తెలిపారు. ఇతర రాజకీయ పార్టీలు నిర్వహించే సభలు సమావేశాలు ఊరేగింపులలో ఎలాంటి ఆటంకాలు సృష్టించేందుకు ప్రయత్నించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రాజకీయ సభలు సమావేశాలలో మతపరమైన, కులాలు వర్గాల మధ్య ద్వేషాలను రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేయరాదన్నారు. అభ్యర్థులు ఏ పార్టీ తరపున వాహనానికి అనుమతి తీసుకుంటారు అదే పార్టీ ప్రచార నిమిత్తం వాడాలని, ఇష్టారాజ్యంగా వాహన అనుమతులు తీసుకుంటే చర్యలు ఉంటాయని తెలిపారు. ఎన్నికల నిబంధనలు పుల్లంగిస్తే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రకారం ఐ పి సి సెక్షన్ 153 ఏ,505(2),188,ప్రకారం మరియు 1951 రిప్రజెంటేషన్ ఆఫ్ ద పీపుల్ యాక్ట్ 133(5),125,126 సెక్షన్ల ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు చేపడతామని హెచ్చరించారు.

## తుక్కుగూడ జన జాతరపై కాంగ్రెస్‌కు
# మరిన్ని ఆశలు

**మొదటి పేజీ తరువాయి...**

కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి సైతం ఈ సభ కు తన పార్లమెంటు పరిధి నుంచి అత్యధిక జనాన్ని తరలించాలనే ప్రయత్నంలో ఉన్నట్లుగా కాంగ్రెస్ శ్రేణులు వివరిస్తున్నాయి. ఈ జన జాతర సభ తర్వాత కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి నియోజకవర్గాల వారీగా మండలాల వారీగా కార్యకర్తలతో సమావేశాలు, ప్రచారాలు చేపట్టనున్నట్టు తెలుస్తుంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో భువనగిరి పార్లమెంటు పరిధిలో కాంగ్రెస్ పార్టీ 8 లక్షల పై చిలుకు ఓట్లను సాధించి అగ్రస్థానంలో ఉన్నది. ఈ స్థానాన్ని మళ్లీ నిలబెట్టుకోవడానికి కాంగ్రెస్ పార్టీ తన ప్రయత్నాలను చేస్తున్నది. కాంగ్రెస్ పార్టీకి సిపిఐ పార్టీ తోడుగా ఉండడంతో మరింత ధైర్యంగా ముందుకు వెళుతున్నది.

### బిఆర్ఎస్, బిజెపి, సిపిఎం ల ఒంటరి పోరాటం

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మినహా బిఆర్ఎస్, బిజెపి, సిపిఎం పార్టీలు తమ ఒంటరి పోరాటాన్ని ఎంచుకున్నాయి. ఇప్పటికే ఈ పార్టీలు భువనగిరి నియోజకవర్గంలో తమ నాయకులు, కార్యకర్తలతో సన్నాహక సమావేశాలను నిర్వహిస్తున్నారు. గత పది ఏళ్లు అధికారంలో ఉండి ఓటమిపాలు కావడంతో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు జీర్ణించుకోలేకపోతున్నారు. భువనగిరి పార్లమెంటు అభ్యర్థిగా బిఆర్ఎస్ పార్టీ కామా మల్లేష్ తో కలిసి అగ్ర నేతలు పార్లమెంటు స్థాయి సన్నహక సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ ఓటమిపాలు ఆయన వెంటనే పలువురు ముఖ్య నాయకులు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు కాంగ్రెస్, బిజెపి పార్టీలలో చేరిపోతుండటం ఆ పార్టీకి తీరని ఇబ్బందులనే తెచ్చిపెడుతున్నది. మరోవైపు కాళేశ్వరం ప్రాజెక్టు లో పిల్లర్లు కొంగిపోవడం, కెసిఆర్ కూతురు కవిత లిక్కర్ స్కామ్ లో జైలు పాలు కావడం, పలువురు అప్పటి ఎస్ఐబి పోలీస్ అధికారులు ఫోన్ టాపింగ్ వ్యవహారంలో అరెస్టులు కావడం తో బిఆర్ఎస్ నాయకత్వాన్ని ఇరకాటంలో పడేసింది. ఎన్నికల్లో ప్రజల ముందుకు వెళ్లడానికి ఓటమి ఒకవైపు వేధిస్తుండగా ఏ కేసులు ఎవరి మెడకు చుట్టుకొనున్నాయోనని ఆందోళన చెందుతూ నాయకులు ధైర్యంగా ప్రజల ముందుకు వెళ్లలేకపోవడానికి కారణాలుగా మారాయనే చెప్పవచ్చు. పార్లమెంట్ లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలవడానికి అసెంబ్లీ ఎన్నికల్లో సాధించిన ఐదు లక్షల 60 వేల ఓట్లకు తోడు మరింత కష్టపడాల్సి ఉంటుంది. ఇక బిజెపి భువనగిరి నియోజకవర్గంలో మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ ను అందరికంటే ముందుగానే అభ్యర్థిగా ప్రకటించి సన్నాహక సమావేశాలను నిర్వహిస్తున్నది. దీనికి తోడు కుల సంఘాలను, బీసీ సంఘాలను ఏకం చేసి లబ్ధి పొందాలని ప్రయత్నంలో ప్రచారాలు నిర్వహిస్తున్నారు. కేవలం ప్రధాని మోడీ పేరు చెప్పుకునే ఎన్నికల్లో లబ్ధి పొందాలని ఆ పార్టీ నాయకులు ప్రయత్నం చేస్తున్నారు. ఇక సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జరిగిన పాలు ఎన్నికల్లోను ఒంటరి పోరునే సాగిస్తుందని చెప్పవచ్చు. దేశవ్యాప్తంగా బిజెపిని ఓడించడానికి ఇండియా కూటమిలో ఉండి పనిచేస్తున్నా తెలంగాణలో మాత్రం ఒంటరిగానే పోరాటం చేస్తున్నది. భువనగిరి పార్లమెంటుకు 2014లో జరిగిన ఎన్నికల్లో చెరుపెల్లి సీతారాములు అభ్యర్థిగా పోటీ చేసి 54 వేల ఓట్లను సాధించగా, 2019లో సిపిఐ పార్టీకి మద్దతు నిచ్చింది. 2024లో జరిగే ప్రస్తుత ఎన్నికల్లో యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఎం కార్యదర్శి ఎండి జహంగీర్ ను ఆ పార్టీ అభ్యర్థిగా నిలబెట్టింది. ఇప్పటికే సిపిఎం పార్టీ పలు మండలలో సన్నాహక సమావేశాలను నిర్వహించి ప్రచారం చేస్తున్నది.

# ప్రపంచపటంలో ఫణిగిరిని నిలిపిన బౌద్ధ శిల్పాలు

ప్రజల పూర్తి సహకారం కావాలి.
ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి,పర్యాటక సాంస్కృతిక,క్రీడలు,పురావస్తు శాఖ ముఖ్య కార్యదర్శి శైలజరామఅయ్యర్.



సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 04 (ప్రజాజ్యోతి):ఫణిగిరిలో లభించిన అద్భుతమైన చారిత్రత్మాక భౌద్ధ శిల్పాలు,నాణేలు వంటి వాటితో మారుములనున్న ఫణిగిరి గ్రామం ప్రపంచ పటంలో నిలిచిందని ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి పర్యాటక సాంస్కృతిక,క్రీడలు పురావస్తు శాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామఅయ్యర్ తెలిపారు.సూర్యాపేట జిల్లా,నాగారం మండలం ఫణిగిరి గ్రామంలోని భౌద్ధ క్షేత్రం కొండపై జరుపుతున్న తవ్వకాలలో వెలువడిన సీసాపు నాణాలను సంబందించి పెట్టిన విలేకరుల సమావేశములో ఆమె మాట్లాడుతు ఫణిగిరిలోని తవ్వకాలలో లభించిన సీసాపు నాణేలతో ఒక మైలు రాయిని దాటిందన్నారు.ఆంధ్ర ప్రదేశ్ లోని అమరావతి,నాగార్జున కొండలలో లభించిన భౌద్ధ చారిత్రిక అనవాళ్లను మించి ఫణిగిరిలో లభ్యమవుతున్నాయని ఇవి చాలా అద్భుత మైనవని కొనియాడారు.చరిత్రలో ఇది మరచిపోలేని రోజని క్రీ. శ. 2 నుండి క్రీ. శ. 4 వ శతాబ్దం వరకు ఇంత పెద్ద మొత్తంలో 3730 నాణేలు లభించటం అరుదైన విషయం అన్నారు.ఈ నాణెములపై ఒక వైపు ఏనుగు,మరొక వైపు ఉజ్జయని గుర్తును కలిగియున్నవని ఇవి ఇక్ష్వాకుల కాల%శీ% నాటి నాణేలుగా నిర్ధారించడం జరిగిందని ఆమె తెలిపారు.ఫణిగిరిలో మ్యూ జియం నిర్మాణానికి జిల్లా కలెక్టర్ తన పూర్తి సహకారాన్ని అందించారని,దీనివలన ఇక్కడ తవ్వకాలలో లభించిన చారిత్రత్మాక ఆధారాలు,పురాతన ఆధారాలు పర్యాటకులు తిలకించే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఇక్కడ లభించిన ప్రతి భౌద్ధ మహా స్తూపం,ఉద్దేశిక స్థూపాలు,సభ మండపాలు,శిలా శాసనాలు,నాణెములు,వీటన్నిటికీ ఫణిగిరి గ్రామ ప్రజలే వారాసులని,ప్రజలు సహకరించాలని అందరం కలిసి ఫణిగిరిని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుదామని,మీడియా ద్వారా ప్రపంచనికి తేలేసే విధంగా తొడ్పాలని తెలిపారు.

ఈ సందర్భంగా సంచాలకులు తెలంగాణ వారసత్వ శాఖ.భారతి హొళ్ళికెరీ మాట్లాడుతూ అర్కలాజి ఇండియా వారి అనుమతితో తవ్వకాలు మొదలు పెట్టమని ఇప్పటి ఏడు సార్లు తవ్వకాలు నిర్వహించటం జరిగిందని,ఇంకా రెండు చోట్ల తవ్వకాల అనుమతి కొరకు అడగటం జరిగిందని,ఇక్కడ లభించిన ఎంతో విలువైన చారిత్రత్మాక ఆధారాలు లాభిస్తున్నాయని అందులో ముక్యమైనవి విహారాలు,గాజు,రాతీ పూసలు,విరిగిన సున్నపు రాతి విగ్రహాలు లభించాయని తెలిపారు.2400 సం,,ల క్రితమే ఎలాంటి సాంకేతిక పరికరాలు లేని రోజుల్లోనే పెద్ద పెద్ద రాళ్ళను కొండల పైకి తీసుకువచ్చి శిల్పాలు గా మలచి వారి చరిత్రను చటారని ఆమె అన్నారు.ఇక్కడ లభించిన భౌద్ధ స్థూపాలను కోన్ని న్యూయార్క్ మ్యూ జియం లో కూడా ప్రదర్శనకు ఉంచామని తెలిపారు.ఆనాటి కాలంలో ఉన్న చరిత్రను ప్రజలకు తెలపటానికి ఇవి ఎంతో ఉపయోగ పడతాయని ఆమె అన్నారు.ఇక్కడ జరుగుతున్న తవ్వకాలకు మీ పూర్తి సహకారం కావాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ బి.ఎస్ లత,ఉప సంచాలకులు నారాయణ.అదనపు సంచాలకులు మల్లు నాయక్,తహసీల్దర్ భ్రమయ్య,అధికారు సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాలని బందెల పిలుపు

విలేకరులతో మాట్లాడుతున్న బందెల సుభాష్



ఆలేరు, ఏప్రిల్ 4, (ప్రజా జ్యోతి): రాష్ట్ర కిసాన్ మోర్చా ఇచ్చిన పిలుపుమేరకు శుక్రవారం జిల్లా కేంద్రంలో జరిగే రైతు సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాలని బిజెపి జిల్లా కిసాన్ మోర్చా అధికార ప్రతినిధి బందెల సుభాష్ పిలుపునిచ్చారు. గురువారం ఆలేర్ పట్టణంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు గంగాపురం కిషన్ రెడ్డి, రాష్ట్ర కిసాన్ మోర్చా పిలుపుమేరకు కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు పకీర్ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో రైతు సత్యాగ్రహ దీక్షను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికలలో రైతులకు ఎన్నో హామీలు ఇచ్చినా ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు గడుస్తున్నాయి రైతులకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడం లేదని, రైతులకు రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసా 15000, రైతు కూలీలకు 12000, కౌలు రైతులకు 15000, పండిన పంటకు కనీస మద్దతు ధర రైతులకు 500 బోనస్ ఇస్తామని చెప్పిన ఈ ప్రభుత్వం హామీలను తుంగలో తొక్కిందని అన్నారు. గత ప్రభుత్వ రైతులను మోసం చేసిన విధంగానే అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రైతులను నట్టేట ముంచిందని వాపోయారు. ఆలేరు ప్రాంతానికి సాగు నీరు అందక భూగర్భ జలాలు అడుగంటి పోయాయి వ్యవసాయానికి కరెంటు కోతతో పంటలు ఎండిపోతే అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు రైతులను పట్టించుకున్న పాపన్న పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మి ఓటు వేసినందుకు రైతులు, ప్రజలు తిరగబడే రోజులు దగ్గరలోనే ఉన్నాయని, రానున్న పార్లమెంటు ఎన్నికల్లో భువనగిరి పార్లమెంటుకు బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ను గెలిపించాలని, కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని ఏర్పాటు తప్పదని అన్నారు. భువనగిరి జిల్లా కేంద్రంలోని జగ్జీవన్ రావు చౌరస్తాలో జరిగే రైతు సత్యాగ్రహ దీక్షకు రైతులు, ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ మండల బిజెపి అధ్యక్షులు నందా గంగేష్, పూజారి కుమారస్వామి, జిల్లా నాయకులు తునికి దశరథ, సముద్రాల ఐడియా శ్రీనివాస్, కామిటికారి కృష్ణ, పట్టణ ప్రధాన కార్యదర్శి కళ్లెం రాజు, సీనియర్ నాయకులు ఎనగందుల సురేష్, పులిపలుపుల మహేష్, మునిగంటి సదానందం, ఆయిలీ సందీప్, కటకం వెంకటేష్, కుండె గణేష్, చింతకింది భాస్కర్ తదితరులు ఉన్నారు.



## వధూవరులను ఆశీర్వదించిన భువనగిరి కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి

భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 04 (ప్రజాజ్యోతి): పట్టణ కేంద్రంలోని జి.బి.అర్ పంక్షన్ హల్ లో యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సీత సుధాకర్ సోదరి అనూష సుధీర్ వివాహానికి టిపిసిసి ఉపాధ్యక్షులు భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తడక రమేష్ సూరపల్లి రాము రుద్ర చందు వేముల ఆనంద్ అడేపు అరవింద్ పెంట నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణ అభివృద్ధికి 500 కోట్లు కేటాయించాలి

రాష్ట్ర అధ్యక్షుడు రాచమల్ల బాలకృష్ణ

భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 04 (ప్రజాజ్యోతి): మండలంలోని పిల్లాయిపలి నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు కల్లేపల్లి కృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు రాచమల్ల బాలకృష్ణ హాజరై ఆయన మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులను తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆదుకోవాలని కోరారు. 50 సంవత్సరాలు దాటిన వారికి వృద్ధాప్య పింఛను ఇవ్వాలి. అకస్మాత్తుగా మరణించిన వారికి 5 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ఇవ్వాలి. నాయి బ్రాహ్మణ ఫెడరేషన్ ను కార్పొరేషన్ గా మార్చి దానికి పాలకమండలి ఏర్పాటు చేసి 500 కోట్లు కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల వెంకటేష్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెంబర్తి శ్రీనివాస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి దుబాయ్ నర్సింగ్ ఆమంచి అంజయ్య పాల్గొన్నారు.



## ఆత్మీయ అభినందన సన్మాన మహోత్సవము



సూర్యాపేట ప్రతినిధి ఏప్రిల్ 04(ప్రజాజ్యోతి):సూర్యాపేట పట్టణంలో రెడ్డి సంక్షేమ సంఘం రెడ్డి సంక్షేమ భవనంలో నూతనంగా ఎన్నికైన బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా నూకల సుదర్శన్ రెడ్డి మరియు సబ్ ఇన్స్పెక్టర్ గా పదవి విరమణ పొందిన అలుగుబెల్లి జగన్మోహన్ రెడ్డి కి సన్మాన కార్యక్రమం రెడ్డి సంఘం తరపున ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా నూకల సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైనందున హర్షం వ్యక్తం చేశారు.అలుగుబెల్లి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ 40 సంవత్సరాలు పోలీసు వివిధ శాఖలో పనిచేసి చిన్న స్థాయి నుండి సబ్ ఇన్స్పెక్టర్ గా పదవి విరమణ పొందాను అని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు రిజర్వేషన్ అతి తక్కువ టైంలో ప్రమోషన్లు ఉన్నందున.ఓసి రెడ్డి కులం వారికి ప్రమోషన్లు కరువై నేను ఎస్సై గా పదవి విరమణ పొందే దౌర్భాగ్యస్థితి ఎదుర్కొన్నాను.ఇప్పటినుండి మా రెడ్డి కుల సంఘం శ్రేయస్సు కొరకై అహర్నిశలు కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గోదాల రంగారెడ్డి,ప్రధాన కార్యదర్శి చిలుముల సునీల్ రెడ్డి,కొండపల్లి దిలీప్ రెడ్డి,దేవి రెడ్డి రవీందర్ రెడ్డి,తుమ్మ రామచంద్ర రెడ్డి,దండ వెంకట్ రెడ్డి,కట్కూరి చంద్రారెడ్డి,నూకల రవీందర్ రెడ్డి,యాస లక్ష్మారెడ్డి,బోళ్ల సోమిరెడ్డి,సూరం అనిల్ రెడ్డి,చిలుమల సైదిరెడ్డి,వెన్న వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు 500 బోనస్ కాంగ్రెస్ ప్రకటించాలి

బిజెపి జిల్లా కిసాన్ ఉపాధ్యక్షులు మేకల చోక్కా రెడ్డి



భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 04 (ప్రజాజ్యోతి): పట్టణ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కిసాన్ ఉపాధ్యక్షులు మేకల చోక్కా రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో రైతు రుణమాఫీ రైతు భరోసా అలాగే పండించిన వడ్లకు క్వింటాల్ 500 రూపాయల బోనస్ వెంటనే ప్రకటించాలని అన్నారు. అలాగే కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలో నిర్వహించే రైతు సత్యాగ్రహ దీక్ష ఈ నెల 5 తేదిన రైతులు పెద్ద ఎత్తున పాల్గొనలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బి.రాజు యాదవ్ బిజెపి జిల్లా కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు బొక్క భగవంతు రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి వెంకటేశం గౌడ్ పాల్గొన్నారు.



## జనం మెచ్చిన జననేత

ఘనంగా అద్దంకి దయాకర్ జన్మదిన వేడుకలు

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 034 (ప్రజాజ్యోతి):రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి,మలిదశ తెలంగాణ ఉద్యమ నాయకులు,జనం మెచ్చిన నేత జనం కోసం నిత్యం తప్పించే నాయకులు ప్రజలు మెచ్చిన నాయకుడు అద్దంకి దయాకర్ జన్మదిన వేడుకలు ఆత్మకూరు (ఎస్)మండలం నెమ్మికల్ లో ఓ ఫంక్షన్ హాల్లో జన్మదిన వేడుకలు కాంగ్రెస్ నాయకులు పిండిగ విజయ్ నేతృత్వంలో కాంగ్రెస్ శ్రేణులు,అభిమానులు గజమాలతో సత్కరించి కేక్ కట్ చేసి బాణసంచా కాల్చి గురువారం జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో అలుపెరుగని నాయకులుగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కొరకు ఎంతో కృషి చేశాడని తెలిపారు.భగవంతుడు ఆయుర్ ఆరోగ్యాలు ప్రసాదించాలని భవిష్యత్తులో ఉన్నతమైన రాజకీయ పదవులు పొందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అక్కినపల్లి రమేష్,ఆలకుంట్ల కృష్ణ,చిరంజీవి,నిద్ర సంపత్ నాయుడు,కుమార్,అశోక్,భాను ప్రసాద్,బయ్య దేవేందర్ యాదవ్,ముజీబ్,వెంకన్న నాయక్,నవీన్ నాయక్,వల్లపురమేష్, నాగేశ్వరరావు,పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




## నూతన వధూవరులను ఆశీర్వదించిన సిపిఎం పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్

నూతన వధూవరులతో ఎండి జహంగీర్



ఆలేరు, ఏప్రిల్ 4,(ప్రజాజ్యోతి): ఆలేరు పట్టణంలో గురువారం జరిగిన పలు వివాహ కార్యక్రమాలకు సిపిఎం భువనగిరి పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎండి జహంగీర్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. దొంతిరి సోమిరెడ్డి ఫంక్షన్ హాల్ లో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు కందుల నాగరాజు సోదరి వివాహానికి, ఇమిడి నర్సింహారెడ్డి ఫంక్షన్ హాల్ లో శర్బనాపురం మాజీ సర్పంచ్ సైదాపురం నరసయ్య కుమారుడు నరేష్ వివాహానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం, పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ మొరిగాడి చంద్రశేఖర్, సిపిఎం జిల్లా నాయకుడు ఎంఎ ఇక్బాల్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కాసుల నరేష్, కందుల నాగరాజు, కంతి విక్రమ్, రాజు, శివ తదితరులు ఉన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## డిప్యూటీ తహశీల్దార్ నాగేశ్వరరావు

భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 04 (ప్రజాజ్యోతి): ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి అని డిప్యూటీ తహశీల్దార్ నాగేశ్వరరావు కోరారు. భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని పిఏసిఎస్ సెంటర్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డిప్యూటీ తాసిల్దార్ నాగేశ్వరరావు మండల వ్యవసాయ అధికారి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అందించే మద్దతు ధర రైతులకు వరి ఏ గ్రేడ్ ధాన్యం 2203, బి గ్రేడ్ ధాన్యం 2183 రూపాయలు ప్రభుత్వం మద్దతు ద్వారా అందిస్తుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ సీఈవో బాల్ రెడ్డి సిబ్బంది శ్రీధర్ రెడ్డి వ్యవసాయ విస్తీర్ణ అధికారి సోనీ, రైతులు బాల్ రెడ్డి పిట్ట శ్రీనివాస్ రెడ్డి మాద్ధి సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డాక్టరేట్ పట్టా అందుకున్న బేగంపేట వాసి జెల్ల అర్చన



రాజాపేట, ఏప్రిల్ 4 (ప్రజా జ్యోతి) : రాజాపేట మండలంలోని బేగంపేట గ్రామానికి చెందిన జెల్ల శ్రీనివాస్ భారతిల కూతురు జెల్ల అర్చన డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. గురువారం తల్లిదండ్రులు తమ ఆనందాన్ని విలేకరులతో పంచుకున్నారు. ఆదిలాబాద్ రిమ్స్ హాస్పిటల్ లో నాలుగు సంవత్సరాల పాటు ఎంబిబిఎస్ చదువు పూర్తి చేసుకొని ఐదో సంవత్సరం ఇంటర్ షిప్ చక్కగా పూర్తి చేసుకున్న జెల్ల అర్చన మంగళవారం సాయంత్రం కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో పలువురు ప్రముఖులచే ధ్రువీకరణ పత్రం అందుకున్నారు. కార్యక్రమం సందర్భంగా అర్చన తల్లిదండ్రులు శ్రీనివాస్ భారతి లను కూడా అభినందించారు. పేద కుటుంబానికి చెందిన అర్చన సరస్వతి కటాక్షం కోసం లక్ష్మీ అవసరం లేదని మరోసారి నిరూపించింది. పీజీ కూడా చదవనున్నట్లు అర్చన తెలిపింది. అర్చన స్వంత గ్రామం అయిన బేగంపేటలోని అన్ని పార్టీల వారు, యువకులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థ వారు, మండలంలోని ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, జర్నలిస్టులు అర్చనను అభినందించారు.



# రంగస్థలాన్ని మించిన నాటకాలు రాజకీయాలే..

## ఎమ్మెల్యే బిఎల్ఆర్ నందిని నాటకోత్సవాల ముగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆసక్తికర వ్యాఖ్యలు



మిర్యాలగూడ, ఏప్రిల్ 04, (ప్రజాజ్యోతి): రంగస్థలంపై ఆడే నాటకాల కంటే.... రాజకీయమే పెద్ద నాటక రంగం అని మిర్యాలగూడ ఎమ్మెల్యే భక్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) ఆసక్తికర కామెంట్లు చేశాడు.



పట్టణంలోని కళాభారతిలో ఆరు రోజులుగా నిర్వహిస్తున్న జాతీయ స్థాయి నందిని నాటకోత్సవాల ముగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కళాకారుల కోసం ఏర్పాటుచేసిన మినీ రవీంద్ర భారతిని ప్రారంభించడం తన అదృష్టం అని అన్నారు. సామాజిక వ్యక్తిగత సమస్యలకు కదా కథనాలు నాటకాల ద్వారా పరిష్కార మార్గం లభిస్తుందని అన్నారు. కళలపై తనకు కొంత అవగాహన ఉందని, ప్రతి వ్యక్తిలో కళాకారుడు దాగుంటాడని ఎమ్మెల్యే బిఎల్ఆర్ అన్నారు. కళాకారులకు అవార్డులు అందజేయడం, సన్మానించడంతో ధన్యునిగా భావిస్తున్నానన్నారు. కళాభారతిలో సమస్యలను పరిష్కరించి, కళాకారులకు తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని భరోసా ఇచ్చారు. కాగా ఇటీవల రాజకీయాల్లో జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో రాజకీయాలను రంగస్థలం నాటకాలతో పోలుస్తూ ఎమ్మెల్యే చేసిన కామెంట్లు ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తించాయి. ఈ కార్యక్రమంలోకౌన్సిలర్ దేశడి శేఖర్ రెడ్డి, మిర్యాలగూడ కళాక్షేత్రం సభ్యులు భుజంగరావు, కృష్ణమూర్తి శర్మ, లక్ష్మీనారాయణ శర్మ, రామలింగా చారి, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుని పుట్టినరోజు వేడుకలు





పెద్దవూర ఏప్రిల్ 4 ( ప్రజా జ్యోతి ) మండల కేంద్రంలోని చలకుర్తి గ్రామానికిచెందిన నాగార్జునసాగర్ నియోజకవర్గ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రివర్యులు సీనియర్ నాయకులు కుందూరు జానా రెడ్డి ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, మండల సీనియర్ నాయకులు హనుమంత్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పబ్బుగిరి, పాండు నాయక్, తెప్పలమడుగు, మాజీ సర్పంచ్ చాముల సువర్ణ –విజయభాస్కర్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షుడు ఈరబోయిన నాగయ్య యాదవ్, పి, రామలింగయ్య సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పోలీస్ బలగాలతో పాలేరుకు నీరు తరలించడం అన్యాయం :వామపక్షాలు

గరిడేపల్లి ఏప్రిల్ 04(ప్రజా జ్యోతి): పోలీస్ బలగాలతో పాలేరుకు నీరు తరలించడం అన్యాయమని వామపక్షాలు డిమాండ్ చేశారు.గురువారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం వెలిదండ గ్రామంలోని ఎన్ఎస్పి కెనాల్ పై సిపిఎం,డెమోక్రసీ పార్టీల ఆధ్వర్యంలో రైతులు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వాళ్లు మాట్లాడుతూ ఎన్ఎస్పి కెనాన్ లిఫ్టుల ద్వారా పాలేరుకు మాత్రమే కాకుండా ఈ ప్రాంతంలో చెరువులు, కుంటలకు కూడా నీరు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పాలేరు రైతులు,ప్రజలు నీరు లేక ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారో ఇక్కడ ప్రజలు,రైతులు కూడా అదే పరిస్థితిలో ఉన్నారని అన్నారు. నిర్బంధంగా లిఫ్ట్ ఇరిగేషన్ విద్యుత్తును తొలగించి తూముల దగ్గర పోలీసు బలగాలతో బలవంతంగా నీరు తరలించడం సబబు కాదని వామపక్ష పార్టీలు అన్నారు. ఎన్ఎస్పి అధికారులు ఏకపక్షంగా వ్యవహరించడం సరికాదని,తొలగించిన విద్యుత్తును పునర్ధరించి, యుద్ధ ప్రాతిపదికన లిఫ్టుల ద్వారా చెరువులు,కుంటలు నింపి ప్రజల దాహాన్ని తీర్చాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మెదరమట్ల వెంకటేశ్వరరావు,ఎంఎల్ పార్టీ న్యూ డెమోక్రసీ డివిజన్ నాయకులు పోటు లక్ష్మయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు,న్యూ డెమోక్రసీ నాయకులు మేకల కనకారావు, నందిగామ సైదులు,కామల్ల నవీన్, ఎల్లావుల సైదులు, శ్రీకాంత్, యానాల, సోమయ్య, వట్టెపు సైదులు తదితరులు పాల్గొన్నారు.





# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన స్నేహితులు

పెన్ పహాడ్ ప్రతినిధి ఏప్రిల్ 4 (ప్రజా జ్యోతి): మండలం పరిధిలోని ధూపహాడ్ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మల్లేపల్లి లక్ష్మీనారాయణ మృతి చెందాడు వారి స్నేహితులు పదవ తరగతి 2000 సంవత్సరం బ్యాచ్ వారు మృతుని కుటుంబానికి వారి పిల్లల యోగక్షేమాలకు 60 వేల రూపాయలు అందజేశారు.ఈ సందర్భంగా చీకటి గూడెం ఎంపీటీసీ దాచేపల్లి నాగేశ్వరావు మాట్లాడుతూ మా సహస్ర మిత్రుడు స్నేహితుడు మాతో చదువుకున్న మల్లెపల్లి లక్ష్మీనారాయణ కొద్ది వయసులోనే అనారోగ్యంతో మృతి చెందడం చాలా బాధాకరమని ఆయన అన్నారు.వారి కుటుంబానికి మా వంతుగా సహకారం అందించడం జరిగిందని అన్నారు కార్యక్రమంలో వీరమల్ల సైదులు, మల్లేపల్లి చంద్రశేఖర్, పిన్నని ప్రవీణ్ కుమార్, మల్లేపల్లి రవి, షేక్ ఉస్మాన్, గుంజ విజయ్ కుమార్, రణపంగా నరసయ్య, రణపంగా అరవింద్ , కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# సూర్యాపేటలో ఘోర రోడ్డు ప్రమాదం

**లారీ ఆటో కారు ఢీ ముగ్గురు మృతి 14 మందికి తీవ్ర గాయాలు.**

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 04 (ప్రజాజ్యోతి):సూర్యాపేట జిల్లా కేంద్రంలోని అంజనాపురి కాలని సమిపంలోని హైవే వద్ద ప్రమాదవశత్తూ లారీని ఆటో డికొన్న ఘటనలో ఇద్దరు మహిళలతో పాటు ఒక చిన్నారి మృతి,పలువురు క్షతగాత్రులకు గాయాలుఅయిన ఘటనపై జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటరావు ద్రిగ్బాంతి వ్యక్తం చేశారు.విషయం తెలిసిన వెంటనే హుటాహుటిన జిల్లా కేంద్రంలో ప్రభుత్వ హాస్పటల్‌కు వెళ్లి క్షతగాత్రులను పరామర్శించారు.గాయాల పాలైన వారిలో కొందరి వ్యక్తుల పరిస్థితి విషమంగా ఉండటంతో డాక్టర్లతో మాట్లాడి హైద్రాబాద్‌లోని గాంధీ,నిమ్స్‌లకు తరలించారు.ఈ సదర్బంగా మాట్లాడుతూ క్షతగ్రాతులకు తక్షణ వైద్యసేవలు అందించేందుకు జిల్ల కేంద్రంలోని హాస్పటల్‌లో 15 టీములలలో 30 మంది



డాక్టర్లను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.అదే విదంగా హైద్రాబాద్‌లో గాంధీ,నిమ్స్ హాస్పటల్‌లలో డాక్లర్లతో మాట్లాడి వైద్యసేవలకు సిద్దం చేసినట్లు కలెక్టర్ తెలిపారు.ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి,వైద్యారోగ్యశాఖ కమీషనర్‌కు సమాచారం అందించామని తెలిపారు.కలెక్టర్ వెంట ఆర్డిఓ వేణుమాధవ్ తాసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి డిఎస్పి రాములు తదితరులు పాల్గొన్నారు.





## వివాహ మహొూత్సవానికి హాజరైన మందకృష్ణ మాదిగ



రాజపేట ఎప్రిల్ 4 (ప్రజా జ్యోతి) శ్రీలత, భగత్ వివాహ మహొూత్సవానికి, దండోరా దళపతి, మహాజన నేత, మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ, బోనగిరి వివేరా,వి కన్వెన్షన్ హాల్లో, ముఖ్యఅతిథిగా హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో, ఎం. ఈ.ఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షుడు ఇంజ మహేష్ మాదిరిగా,రాష్ట్ర సహాయక కార్యదర్శి ఇటికల దేవేందర్ మాదిగ, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు, నల్ల చంద్ర స్వామి మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులుదుబ్బాక రామకృష్ణ మాదిగ, తదితరులు పాల్గొన్నారు

## నందికొండ మున్సిపల్ కమిషనర్, నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌లకు కలెక్టర్ షోకాజ్ నోటీసులు



నల్లగొండ,ఏప్రిల్ 04 (ప్రజాజ్యోతి):నాగార్జునసాగర్ హిల్ కాలనీలో త్రాగునీటి ట్యాంకులో కోతులు పడి చనిపోయిన సంఘటనపై జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు .ఈ విషయంపై నందికొండ మున్సిపల్ కమిషనర్,నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లకు కలెక్టర్ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. అదేవిధంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టీ. పూర్ణచందర్ ను విచారణ అధికారిగా నియమించారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ సంఘటనపై తక్షణమే స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గురువారం నందికొండ హిల్ కాలనీని సందర్శించి విచారణ చేపట్టి తన నివేదికను సమర్పించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విచారణ నివేదిక ప్రకారం నాగార్జునసాగర్ విజయవిహార్ హిల్ కాలనీలో కోతులు పడి చనిపోయిన వాటర్ ట్యాంక్ ద్వారా కేవలం 9 గృహాలకు మాత్రమే త్రాగునీరు సరఫరా అవుతున్నట్లు తన విచారణలో తేలిందన్నారు.ఈ ఇండ్లలో 49 మంది మాత్రమే ఉన్నారని వెల్లడించారు. మొత్తం హిల్ కాలనీలో 3 పెద్ద ట్యాంకులు ఉన్నాయని, 2 హిల్ కాలనీకి, మరొకటి పైలాన్ కాలనీకి త్రాగునీరు అందిస్తున్నాయి.కోతులు పడి చనిపోయిన త్రాగునీటి ట్యాంకు ప్రత్యేకంగా ఉందన్నారు . ఈ సంఘటన జరిగిన వెంటనే నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు కోతులు పడి చనిపోయిన నీటి ట్యాంకు నుండి నీరు రావటం లేదని గుర్తించడం జరిగిందన్నారు.ఈ నెల 3 తేదీన మధ్యాహ్నం 2 గంటలకు సంఘటనను గుర్తించడం జరిగింది.తక్షణమే నీటి సరఫరా నిలిపివేయడమే కాకుండా చనిపోయిన కోతులను తొలగించినట్లు వెల్లడించారు. అంతేకాక మిషన్ భగీరథ ప్రధాన ఇంట్రా పైపులైన్ తో ఉన్న లింకును కూడా తీసివేయడం జరిగింది.ఈ సంఘటన వల్ల ఇప్పటివరకు ఎవరికి ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తలేదని, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సైతం హిల్ కాలనీని సందర్శించి ప్రజల ఆరోగ్య పరిస్థితిపై సమీక్షించినట్లు పేర్కొన్నారు.ఆరోగ్య శాఖ ద్వారా అవసరమైన మందులు కూడా సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. అలాగే 9 గృహాలకు సంబంధించిన ప్రజలకు త్రాగునీరు అందించేందుకు ప్రత్యామ్నాయ పైపులైను ఏర్పాటు చేయడం జరిగింది .తన విచారణ నివేదికలో పేర్కొన్నారు.



## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు తుది జాబితా విడుదల

**కలెక్టర్ దాసరి హరిచందన**

నల్లగొండ,ఏప్రిల్ 04(ప్రజాజ్యోతి):గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటరు తుదిజాబితాను గురువారం జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన ప్రచురించినట్లు తెలిపారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ 01నవంబర్ 2023 తేదీ ఆధారంగా రూపొందించిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల జాబితా పై అభ్యంతరాలను స్వీకరణ పరిష్కారించనున్నట్లు తెలిపారు.అనంతరం ఓటరు తుది జాబితాను గురువారం 12 జిల్లాల కలెక్టర్ కార్యాలయాలు,ఆర్డీవో కార్యాలయాలు, తహశీల్దార్ కార్యాలయాలతో పాటు, సంబంధిత పోలింగ్ కేంద్రాలల్లో సైతం ప్రచురించినట్లు ఆమె వెల్లడించారు.అనంతరం ఆమె గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల వివరాలను విడుదల చేశారు.



## ఉపాధి హామీ కూలీలకు కనీస వేతనం 300 వచ్చే విధంగా చూడాలి

**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ అనిత రామచంద్రన్**

నల్లగొండ, ఏప్రిల్ 04, (ప్రజా జ్యోతి): మాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద పనిచేసే కూలీలకు కనీస వేతనం 300ల రూపాయలు అందే విధంగా అధికారులు ప్రయత్నించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ అనిత రామచంద్రన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఉదయాదిత్య భవన్లో ఆమె గ్రామీణాభివృద్ధి శాఖ, పంచాయతీరాజ్ అధికారులతో ఉపాధి హామీ పథకంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. మార్చి 31 నాటికి పనిచేసిన కూలీలకు సంబంధించిన డేటా ఎఫ్ టి వో ను జనరేట్ చేయాలని, ప్రతిరోజు కూలీల సంఖ్య, వేతనం సమీక్షించాలన్నారు. అలాగే ఉపాధి హామీ పథకం కింద కూలీల సంఖ్య పెరిగే విధంగా చూడాలని ,కూలీలు పనిచేసే చోట తప్పనిసరిగా తాగునీరు, నీడ ఏర్పాటు చేయాలని అన్నారు. కూలీల కనీసం వేతనం 300 రూపాయలు లభించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వ్యక్తిగత మరుగుదొడ్ల పరిశీలనను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, డిఆర్డిఓ నాగిరెడ్డి, జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, డిపిఓ మురళి, ఎంపీడీవోలు, ఎంపీఓ లు తదితరులు పాల్గొన్నారు.



# వేసవిలో ప్రజల దాహార్తి తీర్చేందుకు..... పురోగతిలో ఉన్న తాగునీటి పనులన్నింటిని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

**జిల్లా తాగునీటి సరఫరా ప్రత్యేక అధికారిణి,రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్**
**ప్రతి నీటి వనరును క్లోరినేషన్ తో శుభ్రం చేయాలి**



నల్లగొండ,ఏప్రిల్ 04, (ప్రజా జ్యోతి ): నల్గొండ జిల్లాలోని ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడకుండా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీటిని సరఫరా చేయాలని నల్గొండ జిల్లా తాగు నీటి సరఫరా ప్రత్యేక అధికారిణి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్ ఆదేశించారు. గురువారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఉదయాదిత్య భవన్లో జిల్లాలోని గ్రామీణ పట్టణ, ప్రాంతాలలో తగు నీటి సరఫరా పై మిషన్ భగీరథ, మున్సిపల్, ఇంజనీరింగ్, ఎంపీడీవో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవిలో ప్రజలు ఇబ్బంది పడకుండా ప్రతి ఇంటికి మిషన్ భగీరథ తాగు నీరు వెళ్లాలని, ఇంజనీరింగ్ అధికారులు, ఎం పి ఓ, ఎంపీడీవోలు క్షేత్రస్థాయిలో గ్రామాలలో పర్యటించి తాగు నీటి సమస్యలు లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఎక్కడైనా తాగినీటి సమస్య ఉత్పన్నమైతే తక్షణమే పరిష్క రించాలని అన్నారు. ముఖ్యంగా అన్ని తాగు నీటి నీటి వనరులను శుభ్రం చేయించడంతోపాటు, తప్పనిసరిగా క్లోరినేషన్ చేయాలని చెప్పారు. టాంకులు క్లోరినేట్ చేయాలని అన్నారు. అలాగే ఎక్కడైనా ట్యాంకర్లతో నీరు సరఫరా చేస్తున్నట్లు ఉంటే శుభ్రంగా ఉన్న వాటిని వినియోగించాలని ఆదేశించారు. మండలాల ప్రత్యేక అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు పురోగతిలో ఉన్న తాగునీటి పనులన్నింటిని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, గ్రామాల వారిగా పనులను సమీక్షించాలని అన్నారు. ఈ సందర్భంగా ఆమె ఆయా నీటి శుద్ధి కేంద్రాలు, మండలాలు, బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లవారీగా సమీక్ష నిర్వహించారు. తాగునీటికీ సమస్య రాకుండా ముందస్తు ప్రణాళిక రూపొందించు కోవాలని, ఒకవేళ ఎక్కడైనా తాగునీటి సమస్యలు వస్తే తక్షణమే పరిష్కరించే విధంగా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని అన్నారు. తాగునీటి పనుల పూర్తికి గాను అందుబాటులో ఉన్న 15 ఫైనాన్స్, గ్రామపంచాయతీ, ఇతర నిధులను వినియోగిం చుకోవాలని చెప్పారు. ముందుగా జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన జిల్లాలో తాగునీటి సరఫరా పరిస్థితిపై వివరాలను అందజేశారు. జిల్లాలో 884 రెవెన్యూ గ్రామాలు, 1744 హాబిటేషన్లో తాగునీటిని సరఫరా చేస్తున్నామని మూడు లక్షల 78,000 ఇండ్లకు తాగునీటి సరఫరా చేస్తుండగా, పట్టణ ప్రాంతంలో ప్రతిరోజు 68 ఎం ఎల్ డి నీటిని సరఫరా చేస్తున్నామని తెలిపారు. నల్గొండ పట్టణానికి సంబంధించి ఉదయ సముద్రంలో సరిపోయినంత తాగునీరు ఉందని చెప్పారు. ఇటీవలే అన్ని బోర్లను ఫ్లషింగ్ చేయించడం జరిగిందని, మిషన్ భగీరథ తాగునీటిని ప్రజలు కేవలం తాగేందుకు మాత్రమే వినియోగించాలని, ఇతరత్రా అవసరాలకు వినియోగించ వద్దని ఈ సందర్భంగా ఆమె కోరారు. మండలాలలో ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరు, ఎంపీ ఓ, ఎంపీడీవోలు ప్రతిరోజు గ్రామాలలో క్షేత్రస్థాయికి వెళ్లి తాగునీటిని పర్యవేక్షించాలని, ఎక్కడైనా సమస్య వస్తే తక్షణమే సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. ఇట్రా ద్వారా ప్రతి చివరి ఇంటికి తాగునీరు అందే విధంగా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. అలాగే ప్రతి నీటి ట్యాంకును శుభ్రం చేయడమే కాకుండా క్లోరినేషన్ చేయాల్సిన బాధ్యత క్షేత్రస్థాయి అధికారుల దేనని, ఇందుకుగాను రెగ్యులర్ గా ట్యాంకులు పరిశుభ్రం చేసే షెడ్యూల్ ను ఆయా తాగునీటి ట్యాంకుల వద్ద ప్రచురించాలని అన్నారు. అన్ని గ్రామపంచాయతీలు మున్సిపాలిటీలలో మూగ జీవాల కోసం నీటి తోటలు ఏర్పాటు చేయాలని, ఈ సందర్భంగా ఆమె ఆదేశించారు. స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ టీ పూర్ణచందర్, ఆర్ ఆర్డబ్ల్యూఎస్ఎస్ ఈ వెంకటేశ్వర్లు, డిఆర్డిఓ నాగిరెడ్డి, డిపి ఓ మురళీ జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు ఇంజనీరింగ్ అధికారులు,ఎం పి డి వోలు, ఈ సమావేశానికి హాజరయ్యారు.



# ఘనంగా ముగిసిన నందిని నాటకోత్సవాలు

**విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే బిఎల్ఆర్**

మిర్యాలగూడ, ఏప్రిల్ 04, ( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక మినీ రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్ర భాష సాంస్కృతిక శాఖ, మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం సంయుక్తంగా నిర్వహించిన జాతీయ స్థాయి పద్య,పౌరాణిక,సాంఘిక నందినీ నాటకోత్సవాలు గురువారం ఘనంగా ముగిసాయి. ఆరవ రోజు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిటైర్డ్ ప్రిన్సిపల్ డాక్టర్ సంగనభట్ల నరసయ్య, సీనియర్ రంగస్థల నటులు నూకల జానకి రాములు ముఖ్యఅతిథిగా విచ్చేసి జ్యోతిని వెలిగించి నాటకోత్సవాన్ని ప్రారంభించారు.

ఉ10 గం.లకు టి కృష్ణ ఆర్ట్స్ థియేటర్, మిట్టపాలెం, పల్నాడు జిల్లా వారిచే ప్రేమించే వయసేనా ?అనే సాంఘిక నాటిక,ఉ.11గం.లకు అరవింద ఆర్ట్స్, తాడేపల్లి, గుంటూరు జిల్లా వారిచే జరుగుతున్న కథ అనే సాంఘిక నాటికలు ప్రదర్శించారు. అనంతరం గత ఆరు రోజులుగా నిర్వహించిన నందిని నాటకోత్సవాలలో పద్య సాంఘిక విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కథనాలు, నటీనటుల ఎంపిక ను జ్యూరీ కమిటీ ప్రకటించింది. పద్య నాటిక విభాగంలో ఉత్తమ నటిగా శ్రీకృష్ణ కర్ణార్జునీయం నాటికలో కుంతీ పాత్ర పోషించిన సురభి ప్రభావతి, ఉత్తమ నటుడిగా అదే నాటికలో శ్రీకృష్ణుడి పాత్ర పోషించిన జి. శ్రీనివాస్ రెడ్డిలు ఎంపికయ్యారు. ఉత్తమ ప్రదర్శనగా మాధవ వర్మ నాటకం, ద్వితీయ తృతీయ స్థానాలలో శ్రీకృష్ణ కర్ణార్జునీయం, మైరావణ నాటికలు ఎంపికయ్యాయి. సాంఘిక నాటిక ప్రదర్శనలో ఉత్తమ నటిగా నాన్న నేను వచ్చేసా నాటికలో సావిత్రి పాత్ర పోషించిన అమృత వర్షిని, ఉత్తమ నటుడిగా జరుగుతున్న కథ నాటికలో నరసింహ పాత్ర పోషించిన గంగోత్రి సాయి ఎంపిక కాగా, ఉత్తమ ప్రదర్శనగా నాన్న నేనో చేస్తా సాంఘిక నాటకం, ద్వితీయ,తృతీయ స్థానాలలో జరుగుతున్న కథ, రాత అనే నాటికలుఎంపికయ్యాయి. ఇవి గాక పలు కేటగిరీలో నటీనటులు, ప్రదర్శనలు, ఎంపికయ్యాయి.విజేతలకు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బిఎల్ఆర్ ), మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి లు బహుమతులు, ప్రశంసా పత్రాలు, పతకాలు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ సామాజిక సమస్యలకు పరిష్కారం చూపే మార్గాలుగా నాటకాలు రూపొందాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ నేటి సినిమాలు, టీవీ సీరియల్ లు, సెల్ఫోన్లో యువతను పెడదారి పట్టిస్తున్నాయని, వీధి నాటకాల ద్వారా సామాజిక రుగ్మతలను ఎండగడుతూ, యువతను మంచి మార్గంలో నడిపే దిక్సూచిలుగా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి, మిర్యాలగూడ సాంస్కృతిక కళా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు తడకమళ్ల రామచంద్రరావు, అధ్యక్షుడు బోయినపల్లి భుజంగరావు, ప్రధాన కార్యదర్శి పులి కృష్ణమూర్తి శర్మ, పుల్లా బట్ల లక్ష్మీనారాయణ శర్మ, గ్యార సాయిలు, పరిమి రామావతారం, మామిడాల ఉపేందర్, దుర్గి శ్రీనివాస్ శర్మ, రామలింగా చారి, ఎడ్ల వెంకటేశ్వర్లు, రాఘవయ్య, ఎండి ఇనాయతుల్లా, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.





